


చాలా కాలం తరువాత, అభయ సంస్థకి కళ వచ్చింది

27.07.25: రుద్రాభిషేకం అంటే...

ఇప్పుడు డ్రైవింగ్ శిక్షణ కోసమై వచ్చిన 15 మంది పిల్లలు ఎంతో ఉషారుగా కార్యక్రమానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు. మరొక ప్రక్క బ్యాచ్ కు నలుగురు చెప్పున డ్రైవింగ్ తరగతులకు వెళ్ళారు. మిగతా వాళ్ళు సాయం చేస్తూ పూజలో పాల్గొన్నారు. మధ్యలో యువ జన సాధికారత సంచాలకులు PSR మూర్తి గారు వస్తే వారు పిల్లలతో మాట్లాడారు కూడా. ఇలా అన్ని పనులు చక్క బెట్టారు.

కొన్ని రోజుల ముందు శిక్షణ పూర్తి చేసుకున్న 6 మంది ఆడ పిల్లలు...అమ్మ గారింటికి వచ్చినట్టుగా...ఎంతో చక్కగా రెడీ అయ్యి...ఒక బియ్యం మూట తీసుకుని వచ్చారు. ఎంతో ప్రేమతో అన్ని పనులు వాళ్ళు దగ్గరుండి చేస్తుంటే...ఇంట్లో ఆడ బిడ్డలు వచ్చినట్లు అయింది. పూజ ముగిశాక అందరూ తలా ఒక పని అందుకుని ఆశ్రమాన్ని శుభ్రంగా చేసి వెళ్తుంటే ఎంతో ఆనందం అయింది. ఇలాంటి పిల్లలు కదా మా పిల్లులు అనుకోవాలి.

అభయ సిబ్బంది, వెంకట్, మంగ, నరసమ్మ, సత్యమ్మ, నరసింహ, శివ, విశ్వజిత్ అన్ని పనులను చక్కగా పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయ వంతం చేసారు.

ఇలా ఆనంద నిలయం నిజంగానే ఆనంద మాయం అయింది. - అభయ బృందం